సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
23 ఆదివారం, జూన్ 2024 పేజీలు: 08

# ప్రొద్దుటూరులో దారుణ హత్య



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : స్థానిక పట్టణం లోని రామేశ్వరం ఏరియాలో ఉండే తొగట క్షత్రియ కళ్యాణమండపం కొద్ది దూరంలో ఒక బ్రాందీ షాపు ఈ రెండిటి మధ్యన దర్గ బజార్ వీధికి చెందిన షేక్ ఇర్షాప్ అనే ఆటో డ్రైవర్ని ఎవరో బండరాళ్లతో కొట్టి హత్య చేసినట్టు కనిపిస్తుంది . బ్లూ కోర్ట్ పోలీసులు అటుగా వెళుతూ దగ్గరికి వెళ్లి చూడగా ఎవరో హత్య చేశారని నిర్ధారించుకొని వన్ టౌన్ సిఐ కి విషయం తెలుపగా హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించి విషయం డిఎస్పి కి తెలుపగా డిఎస్పి సంఘటన స్థలాన్ని చేరుకొని చనిపోయిన చాన్ భాష ను పోస్టుమార్టం కొరకు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీమా సొమ్ము కోసం సొంత బావమరిదిని హతమార్చిన బావ

**ప్రమాదంగా చిత్రీకరించి పోలీసులకు చిక్కి కటకటాల పాలు**

**డబ్బు కోసం దారుణానికి ఒడిగట్టిన వైనం**

చెన్నూరు, మేజర్‌న్యూస్ : బీమా సొమ్ము కోసం సొంత బావమరిదిని అంతమొందించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాడు ఓ దుర్మార్గుడు. ఈ అవమావీయ సంఘటన మండల కేంద్రమైన చెన్నూరులో ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. ఇన్‌చార్జి సీఐ శంకర్ నాయక్ తెలిపిన వివరాల మేరకు వివరాలిల ఉన్నాయి చెన్నూరు మండలం కనపర్తి గ్రామానికి చెందిన భూమి రెడ్డి నారాయణ రెడ్డి (38) వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ ఉండే వాడు. వివాహం కాకపోవడంతో ఆయన తన తల్లితో కలిసి జీవించేవాడు. కొన్నేళ్ల కిందట తన చెల్లెలు లక్ష్మీదేవిని చెన్నూరుకి చెందిన బాల గురు ప్రసాద్ రెడ్డికి ఇచ్చి వివాహం చేశారు. కుటుంబ సమస్యల కారణంగా నారాయణరెడ్డి మద్యానికి బానిసయ్యారు. నారాయణరెడ్డి ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు గమనించిన తన బావ బాల గురు ప్రసాద్ రెడ్డి ఇటీవల శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 12.5 లక్షలకు రెండు బీమా పాలసీలు చేయించాడు .అయితే ఈ పాలసీలకు నామినిగా తన భార్యను చేర్చాడు. గురు ప్రసాద్ రెడ్డి వచ్చిన దుర్మార్గపు ఆలోచనలతో బీమా డబ్బు కోసం బావమరిదిని హతమార్చి ప్రమాదంగా చిత్రీకరించి బీమా సొమ్ము తీసుకోవాలని పన్నాగం పన్నాడు. ఇందులో భాగంగా ఈనెల 18వ తేదీ రాత్రి తన బామ్మర్ది నారాయణరెడ్డిని చెన్నూరు శివారులోకి రప్పించి మద్యం తాగించి మత్తులోకి వెళ్లిన అతనిని పెద్ద దిమ్మెతో తలపై కొట్టి హతమార్చాడు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేదుకు మృత దేహాన్ని సమీపంలోని కడప కర్నూలు జాతీయ రహదారిపై పడేసి ఇంటికి వెళ్ళిపోయాడు. రాత్రి వేళలో పలు వాహనాలు మృతదేహం పైనుంచి మృత దేహం ఛిద్రమైంది. మృతదేహన్ని సమీప టోల్ ప్లాజా వాహన సిబ్బంది గుర్తించి మృతుడి వద్దనున్న ఆధార్ కార్డు ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశారు. నిందితుడు బాల గురుప్రసాద్ రెడ్డి ఏమీ తెలియనట్లు స్థానిక పోలీస్ స్టేషన్ వెళ్లి తన బావమరిదిని గుర్తు తెలియని వాహనం డికొట్టడంతో మృతి చెందినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

8లో

# రాజంపేటలో మట్టి మాఫియా జోరు





**వంత పాడుతున్న అధికారులు,,,**

**ఊటుకూరులో మట్టి రవాణాలను అడ్డుకున్న ప్రజలు,,,**

**అధికారులపై ఆగ్రహం,, రోడ్డుపై బైఠాయింపు,,,**

**రెవెన్యూ,మైన్స్ అధికారుల కనుసన్నలలో మట్టి మాఫియా ఆగడాలని ప్రజల ఆగ్రహం**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వంలో భారీగా జరిగిన మట్టి మాఫియా జోరు అధికారం మారిన ఏమాత్రం తగ్గలేదని అనేక ప్రాంతాల్లో మట్టి మాఫియా రెచ్చిపోతున్న తీరు చూస్తే అర్థమవుతుంది. గత ప్రభుత్వంలో చెరువులు కుంటలు అన్ని స్వాహా చేసిన మట్టి మాఫియా ప్రస్తుతం కూడా అదే జోరు కొనసాగిస్తుంది. మరి ఇంత నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారి పైనే వందలాది టిప్పర్లతో మట్టి తోలుతున్న మరి అధికారులు మాత్రం పూర్తిగా తమకెందుకు అనే విధంగా ఆలోచిస్తూ, గత ప్రభుత్వంలో మట్టి మాఫియా వారి అడుగులకు మడుగులొత్తిన్నట్లే ప్రస్తుతం కూడా వ్యవహరిస్తున్నారు. ఇక అధికారుల తీరుతో విసిగిపోయిన ప్రజలు మట్టి మాఫియా ఎదుర్కొనేందుకు స్వయంగా రంగంలోకి దిగారు. శనివారం రాజంపేట మండలం ఊటుకూరు గ్రామం నందు అక్రమ మట్టి తరలింపు అడ్డుకొని, రోడ్డుపై బైఠాయించి ప్రజలు ఆందోళన నిర్వహించారు. అక్కడికి వచ్చిన అధికారులను కూడా నిలదీశారు. అయితే ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు జవాబు ఇచ్చేందుకు కూడా అధికారులకు నోట మాట రావడం లేదంటే మరి మట్టి మాఫీయా కు ఏ విధంగా అధికారులు వత్తాసు పలుకుతున్నారో, అక్రమ మట్టి రవాణాకు ఏ విధంగా వంత పాడుతున్నారో స్పష్టంగా అర్థమవుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో మట్టి మాఫియాకు అండగా

4 లో

# పాడా బిల్లుల పరిస్థితి ఏంటని నిలదీయండి

**అంత వ్యతిరేకతలోను జగన్ వైపు నిలిచిన పులివెందుల వాసులు**

**నెత్తిన పెట్టుకున్న వారికి కాదని - కమీషన్ ఇచ్చే వారికి బిల్లులు చెల్లింపు**

**జగనే స్వయంగా బిల్లులు చెల్లించి ఆదుకోవాలి**

**కక్ష సాధింపు చెయ్యం ముఖ్యమంత్రికి సిఫారసు చేస్తా**

**తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి**



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల నాయకులు నేడు పులివెందులకు వస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మా బిల్లుల పరిస్థితి ఏంటి అని నిలదీయాలి అని పులివెందుల నియోజవర్గ తెదేపా ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం విజయవాడ కేంద్రం నుంచి బీటెక్ రవి ఒక వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా వీడియోలో ఆయన మాట్లాడుతూ పులివెందుల అభివృద్ధి కోసం అని పాడా అనే సంస్థ ను ఏర్పాటు చేసి దాదాపు ఏడు వందల కోట్ల పనులు చేయడం జరిగిందని ఎన్నికలకు ముందే గత ప్రభుత్వంలో చేసిన నీరు చెట్టు పనులు మన ప్రభుత్వం వచ్చిన తరువాత బిల్లులు చెల్లించకుండా వారిని ఇబ్బంది పెట్టినామని అలాగే మమ్మల్ని కూడా మన ప్రభుత్వం రాకపోతే ఇబ్బంది పెడతారు. కావున మా బిల్లులు మాకు ఇప్పించమని జగన్ మోహన్ రెడ్డికి ఎంపీ అవినాష్ రెడ్డికి మొరపెట్టుకున్నా వారికి మాయ మాటలు చెప్పి పబ్బం గడుపుతూ బిల్లులు చేయకుండా మొండి చేయి చూపడం జరిగిందన్నారు. కౌంటింగ్‌కు నాలుగు రోజుల ముందు పులివెందుల మెడికల్ కళాశాలకు 100 కోట్లు, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి సంస్థలకు వేల కోట్లు విడుదల చేయడం జరిగిందని కానీ పులివెందుల పాడా పనులు చేసిన నాయకులకు రిక్త హస్తాలు చూపించడం జరిగింది అన్నారు. పులివెందుల నాయకులకు బిల్లులు చేస్తే ఏమి రాదు అదే రామచంద్ర రెడ్డి వారికి చేస్తే పది శాతం కమిషన్ వస్తుందని జగన్ బిల్లులు చేయడం జరిగిందన్నారు. 1978 నుంచి వైఎస్ కుటుంబ సభ్యులకు జగన్మోహన్ రెడ్డికి పులివెందుల వాసులు మద్దతు

4లో

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవు

**తహసీల్దారు మురాషావలి**



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : మండలంలోని పెన్నానది పరివాహక ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని తహసీల్దారు మురాషావలి హెచ్చరించారు. మండలకేంద్రమైన సిద్దవటం తహసీల్దారు కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ పెన్నానది పరీవాహక ప్రాంతాల నుంచి జోరుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు తమకు ప్రజలు నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. జిల్లా కలెక్టర్, ఆర్డీఓ వద్ద నుంచి తమకు ఇసుక అక్రమ రవాణా జరకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు వచ్చాయన్నారు. దీనిపై గ్రామ సచివాలయాల్లో ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఒక కమిటీ వేస్తున్నామని, పెన్నానదిలో ఎక్కడెక్కడ ఇసుక నిలువలు ఉండేదని కమిటీ నిర్ధారిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ ఆదేశాలు వచ్చేంత వరకు పెన్నానదిలో ఎక్కడ కూడా ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే జహా ప్రజారంజక పాలన అందిస్తారు

**– టిడిపి యువ నాయకులు బండి పవన్ కుమార్ కితాబు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మదనపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రజారంజకమైన పాలన అందిస్తారని మదనపల్లి పట్టణం, నీరుగట్టు వారి పల్లికి చెందిన టిడిపి యువ నాయకుడు బండి పవన్ కుమార్ కితాబునిచ్చారు.శనివారం మూడవ వార్డు సచివాలయంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యేల చిత్రపటాలను పవన్ కుమార్ పార్టీ నాయకులతో కలిసి అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వైకాపా రాక్షస పాలన నుండి రాష్ట్ర ప్రజలకు విముక్తి కల్పించేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చి రాష్ట్రాన్ని వైకాపా నుండి కాపాడడంలో సఫలీకృతులయ్యారన్నారు.ఇదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పాలన కొనసాగిస్తారన్నారు.ఇక మదనపల్లి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అభివృద్ధి చేస్తారని,ముఖ్యంగా చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ఇకమీదట రాష్ట్ర ప్రజలకు అన్నీ మంచి రోజులేనని తెలిపారు.

# మాతృ మరణాలపై సమీక్ష



కడప ఐటి సర్కిల్ మేజర్ న్యూస్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం లోని ఛాంబర్ నందు డాక్టర్ నాగరాజు దువ్వూరు కాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించారు. మాతృ మరణాలకు గల కారణాలు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మరియు ఉన్నత ఆసుపత్రుల స్పెషలిస్ట్ వైద్యులతో చర్చించారు. ఆయా ఆసుపత్రుల యందు అందించిన సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు గారు ఆరోగ్య సిబ్బంది హై రిస్క్ గర్భవతులను గుర్తించి రెగ్యులర్‌గా ఫాలోఅప్ చేయవలెనని మరియు బర్త్ ప్లాన్ గురించి తెలియజేయవలెనని చెప్పారు. డాక్టర్ హిమదేవి డి.సి.హెచ్.ఎస్ నాలుగు లేదా ఐదు ప్రసవములు అవడం వలన కూడా మాతృ మరణములు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మాతృ మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.నాగ రాజు, డాక్టర్ హిమదేవి డి.సి.హెచ్.ఎస్, డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్ డి.ఐ.ఓ., డాక్టర్ లక్ష్మీ నారాయణమ్మ స్త్రీవ్యాధి నిపుణుల విభాగాధిపతి రిమ్స్, డాక్టర్ సునీల్ అనస్థీషియా రిమ్స్, డాక్టర్ కిషోర్ జనరల్ మెడిసిన్ రిమ్స్, అరుణ కుమారి, సురేంద్రకుమార్ 108 జిల్లా కోఆర్డినేటర్, దువ్వూరు కాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు హాజరయ్యారు.

# సలావుద్దీన్‌కు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి ఇవ్వాలి



కడప సిటి మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న సంఘ సేవకుడు సయ్యద్ సలావుద్దీన్ కు అధిష్టానం పీసీసీ ఉపాధ్యక్ష పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని అభిమానులు కోరుతున్నారు. కడప అసెంబ్లీ స్థానానికి బరిలో ఉండి అధిష్టానం ఆదేశాల మేరకు తప్పుకొని కడప ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం ఎంతో కృషి చేశారు కడప సెగ్మెంట్ లో ఎంపీకి,ఎమ్మెల్యేకు గౌరవప్రధమైన ఓట్లు లభించాయంటే అందుకు సలావుద్దీన్ సేవలే అని చెప్పడం అతిశయోక్తి కాదు.అధిష్టానం ఆదేశాలను వినయ విధేయలతో శిరశావహించే సయ్యద్ సలావుద్దీన్ తన స్వంత నిధులతో కరపత్రాలు, వాహన ప్రచారం నిర్వహించి కడప ప్రజల హృదయంలో కాంగ్రేస్ పార్టీ పట్ల సానుభూతి పెరిగేలా చేశారు. పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్న సయ్యద్ సలావుద్దీన్ సేవలను రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిళమ్మ గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవితో సత్కరించాలని కడప ప్రజలు,పార్టీ అభిమానులు కోరుతున్నారు

# గ్రీవెన్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్

చెన్నూరు మేజర్ న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ప్రకాష్ బాబు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో ఇకపై ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.ప్రజల నుంచి వినతులు స్వీకరణకు తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం గ్రీవెన్స్ నిర్వహిస్తామన్నారు.ఈ గ్రీవెన్స్‌కు మండల స్థాయి అధికారులు హాజరవుతారని చెప్పారు.మండల పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలందరూ వారి సమస్యలపై వినతులను గ్రీవెన్స్ లో అందరు చేయవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నాలి పుల్లారెడ్డి ట్రస్టు సేవలు అభినందనీయం



కలసపాడు మేజర్ న్యూస్ : ఎగువ రామాపురంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పలు రకాల సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు విద్యారంగానికి నాలి పుల్లారెడ్డి యాదవ్ ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎస్టీయు రాష్ట్రఅదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, ఎగువ రామాపురం సర్పంచ్ ఎన్.వెంకటయ్య పేర్కొన్నారు. శనివారం ఇ.రామాపురంలోని జడ్పీ హైస్కూలు నందు 2024 పదవతరగతి పరీక్షలలో టాపర్లుగా నిలిచిన విద్యార్థినులకు డి.తంబళ్లపల్లె గ్రామానికి చెందిన నాలిపుల్లారెడ్డి యాదవ్ ట్రస్టు ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహక బహుమతులను అందే జేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు ఎస్.కమాల్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న రమణారెడ్డి, వెంకటయ్యలు మాట్లా డుతూ, పేద బడుగు బలహీన మధ్యతరగతి వర్గాల పిల్లలు విద్యాపరంగా అభివృద్ధి చెంది నపుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని భావించి వారిని ప్రోత్సహించాలనే ఒక మంచి సదుద్దేశంతో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ట్రస్టు వ్యవస్థాపకులు నాలి క్రిష్ణారెడ్డి యాదవ్,నాలి రామక్రిష్ణయాదవ్ అభినందనీయులని పేర్కొన్నారు. ట్రస్టు వ్యవస్థాపకులు క్రిష్ణారెడ్డి యాదవ్, రామక్రిష్ణ యాదవ్ మాట్లాడుతూ తాము పుట్టిపెరిగిన ప్రాంతానికి తమవంతు సహాయం అందించాలనే ఆలోచనతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయం చేస్తామ న్నారు. అనంతరం మార్కుల పరంగా ప్రథమస్థానంలో నిలిచిన బారగజ్జి మొబీనాకు ఐదువేల రూపాయలు, ద్వితీయస్థానం సాధించిన బసిరెడ్డి తేజశ్రీకి నాలుగు వేల రూపాయలు, తృతీయస్థానం సాధించిన పెయ్యల భార్గవికి మూడు వేల రూపాయలు నగదు ప్రోత్సాహకాలతో పాటు, మొమెంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు.మూడవ తరగతి విద్యార్థులందరికీ పలకలు పంపిణీ చేశారు. శింగరాయపల్లె ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయురాలు బి.వనజమ్మ నాలుగవ తరగతి విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయురాలు పి.జె.పి.కవిత, మండల నాయకులు ఎ.గురివిరెడ్డి, బి.నారాయణ, మార్కెట్ యార్డుడైరెక్టరు శింగరయ్య, గ్రామ ప్రజలు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మండలంలోని కల్లూరు కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని కల్లూరు, అమృత నగర్, కాకిరేణి పల్లె నరసింహపురం చెన్నమరాజు, పల్లె గోపవరంలలో ఉన్న కోనేరు లలో మరియు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల నివారణ చర్యలలో బాగంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గంబూసియా చేపలని వదలడం జరిగింది. ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున ప్రజలు నీరు ఉన్న ప్రాంతాలను శుభ్రం గా ఉంచుకోవాలి అని వారం వారం డ్రై డే ఫ్రైడే పాటించాలి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మి నారాయణ సీ హె చ్ ఓ గౌతమీ సంధ్య గంగాధర్ ఏ యన్ యం లు వేదవతి ప్రమీల యశోద ఆశాలు మేరీ బిందు వెంకట సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారినా తీరు మార్చుకోని రెవెన్యూ అధికారులు: సిపిఐ




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ వైసిపి ప్రభుత్వంలో తారాస్థాయిలో జరిగిన ప్రభుత్వ భూముల కబ్జాను పూర్తిస్థాయిలో వెలికి తీసి కబ్జాదారు లపై చర్యలు తీసుకోవడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫల మయ్యారని ఆయన పేర్కొన్నారు. పాలకులు మారుతున్న ప్రభుత్వ అధికారుల తీరు మాత్రం మారలేదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విమర్శించారు. శనివారం పోరుమామిళ్ల పట్టణంలోని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆఫీసు నందు నాలుగు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో ఇటీవల కాలంలో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున కబ్జా జరుగు తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని తెలిపారు. సమా వేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ మండల కార్యదర్శి రవికుమార్ కార్యవర్గ సభ్యులు కేశవ సుబ్బారెడ్డి మండల నాయకులు ప్రసాద్, సఫా చాంద్ బాషా విశ్వాసమ్మ, చంద్ర రేణుకమ్మ పాల్గొన్నారు.

# ముస్లిం వధువు వివాహానికి బీరువా వితరణ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోయినా ఒక్కగానొక్క కుమార్తె పెళ్ళి చేయడానికి ఎన్నో యిబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి చేదోడుగా పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో బీరువా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటరీ తెలుగు దేశంపార్టీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి యమ్.మల్లికార్జున, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రాము నాయుడు, కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబుబ్ బాష, కడప పార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహ, కడప పార్లమెంటరీ తెలుగు దేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు డా.మచ్చా నాగభూషణం (అఖండ), షేక్ మొహిద్దిన్, గంగుల కృష్ణచైతన్యరెడ్డి, శివరామ్ పాల్గొన్నారు.

# పేద విద్యార్థులను ఆదుకోవాలి



వీరబల్లి మేజర్ న్యూస్ పేద విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వీరబల్లి తాసిల్దార్ కెవి శ్రీనివాసులు మండల అధ్యక్షులు గాలివీటి రాజన్న రాజేంద్రనాథ్ రెడ్డిలు తెలిపారు. వీరబల్లిలోని ఉర్దూ పాఠశాలలో రాస్ (రూరల్ అవేర్నెస్ సేవా సంస్థ) ఆధ్వర్యంలో ఎన్నారై దాత కాజా హుస్సేన్ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు విద్యాసామాగ్రితో పాటు ప్లేట్ గ్లాసు లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ పేద విద్యార్థులను ప్రతి ఒక్కరు ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు అదేవిధంగా ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ఎన్నారై దాత కాజా హుస్సేన్ కు కృతజ్ఞతలు తెలిపారు అదే విధంగా మరికొందరు దాతలు విద్యార్థులను ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. ప్రతి ఒక్కరూ నిరుపేదలకు తోడుగా ఉంటూ నిరుపేద విద్యార్థులకు ఆర్థికంగా ఎదిగేందుకు వారి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కోవలో గత కొన్నేళ్లుగా సేవలందిస్తున్న రాస్ స్వచ్ఛంద సేవ సంస్థ ప్రెసిడెంట్ వలిబాషా సిబ్బంది కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో పాటు నాయకులు చిన్న రెడ్డప్ప జయ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో వంటశాల మార్పు చేయరా?!

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం జిల్లాలోని ముఖ్యమైన పాఠశాలగా కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అరకొర సౌకర్యాలతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు ముఖ్యంగా పాఠశాలలో ఉపాధ్యాయులు బోధనా పనితీరుపై కూడా విమర్శలు వస్తున్నాయి విద్యార్థులకు మంచి ఉద్దేశంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజనా పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్కడ వంటశాల పరిస్థితి చూస్తే ఇంత అధ్వానంగా ఉంది అంటే వర్షం వస్తే చాలు అక్కడ వంట చేసే పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది ఆ వర్షపు నీరు వంట చేసేటప్పుడు వంటలో పడుతూ ఉండడం అలాంటి ఆహారాన్ని విద్యార్థులకు వడ్డించడం జరుగుతుంది సంవత్సరాలు గడుస్తూ ఉన్నప్పటికీ కూడా ఇక్కడ ఉపాధ్యాయులకు కానీ ప్రధానోపాధ్యాయులు కానీ దీని మీద దృష్టి పెట్టకపోవడం బాధాకరము విద్యార్థులు భోజనం చేసేటప్పుడు సరైనటువంటి సౌకర్యం లేక చెట్ల కిందనే భోజనం చేస్తూ ఉంటారు చెట్ల పైనుండి అనేక రకాలైన ఆకులు దుమ్ము ధూళి కూడా తినే ఆహారంలో పడుతుండడం చూసి విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల సౌకర్యం కూడా ప్రజలకు పూర్తిస్థాయి లో అందుబాటులో లే వాని ఉన్న అరకురా మరుగుదొడ్లు కూడా అపరిశుభ్రతకు మారుపేరుగా ఉన్నాయని విద్యార్థులు తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కనీసం వంటశాలకు తాత్కాలిక మరమ్మత్తులైన చేయకపోతే విద్యార్థులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడుతుంటారని తెలియజేశారు అధికారులు ఎన్నిసార్లు ప్రభుత్వ పాఠశాలను



సందర్శించి నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి సమర్పిస్తున్నారు కానీ గత ప్రభుత్వంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం జరిగింది ఇప్పటికైనా స్థానిక నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## "ప్రజ్ఞాన ప్రకాశిక" జ్ఞాన పరిణతికి నిదర్శనం

### విసి ఆచార్య చింతా సుధాకర్



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: తన స్వతంత్రమైన విచారశక్తితో భగవంతుడు, ఓంకారము, ఆత్మ, ప్రజ్ఞానము, పరమాత్మ వంటి ఆధ్యాత్మిక పదాలకు కొత్త నిర్వచనం చెప్పి విద్వాన్ కె.వి. రమణారెడ్డి తాత్విక భేరి మోగించారని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ఉద్ఘాటించారు. రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజు, వైయస్సార్ జిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో కడప సి.పి. బ్రౌన్ పరిశోధన కేంద్రంలో శనివారం ఉదయం 10 గంటలకు కె.వి. రమణారెడ్డి రచించిన 'ప్రజ్ఞాన ప్రకాశిక' పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా ఆవిష్కర్తగా విచ్చేసిన చింతా సుధాకర్ మాట్లాడుతూ రమణారెడ్డి మొదట 'సాక్షాత్కారం' తర్వాత 'గీర్వాణి తిలకం గీతాంజలి' రచించారని, ఇప్పుడాయన రచించిన 'ప్రజ్ఞాన ప్రకాశిక' జ్ఞాన పరిణతికి నిదర్శనంగా చెప్పవచ్చన్నారు. ఈ గ్రంథంలో ఆయన ద్వైత, అద్వైత, విశిష్టాద్వైతాలను కప్షుణ్ణంగా పరిశీలించి ఈ త్రిమతాల తాత్విక చింతనను చారిత్రిక దృక్పథంతో విశ్లేషించారన్నారు. సభాధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఏ వాదం ఏ వాదానికి కారణమైందో దేని ప్రభావంతో అది పుట్టుకొచ్చిందో మొదలైన విషయాలను రమణారెడ్డి నిష్పక్షపాతంగా విశ్లేషించారన్నారు. విశిష్ట అతిథి ఆచార్య గురివిరెడ్డిగారి శివారెడ్డి మాట్లాడుతూ ఉపనిషత్తుల ద్వారా మనకు లభించిన మహత్తర తాత్విక వారసత్వాన్ని మానవాళి జీర్ణించుకుని, ఆదరించి, ఆచరించి ఉన్నట్లయితే రమణారెడ్డి చెప్పిన మాటలు అక్షర సత్యాలన్నారు. ఆచార్య మేడిపల్లి రవి కుమార్ పుస్తకాన్ని సమీక్ష చేస్తూ సామాజికుల నాల్కలపైన తరచుగా నలుగుతూ ఉన్న సనాతన ధర్మం, హైందవ ధర్మం, కర్మ సిద్ధాంతం వంటి అనేక అంశాలపై రమణారెడ్డి సుదీర్ఘ వివరణలు ఇచ్చారని కార్యక్రమంలో గజ్జల అశోక్ రెడ్డి, ఆచార్య నల్లపరెడ్డి ఈశ్వర రెడ్డి, లయన్ కె. చిన్నప్ప రెడ్డి, రచయిత కె.వి. రమణారెడ్డి, డా. భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డా. చింతకుంట శివారెడ్డి పసుపులేటి శంకర్, ఎ. రామాంజుల రెడ్డి, కల్లూరు బాల యల్లారెడ్డి, డా. వెల్లాల వేంకటేశ్వరా చారి, భూపతి రాయల్, ఆధ్యాత్మిక చింతనాప రులు, సాహితీవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యువ రచయితలకు అవకాశం

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ విజయవాడలో డిసెంబర్ నెల లో జరిగే జాతీయ తెలుగు యువ రచయితల సమ్మేళనానికి 40 సంవత్సరాలలోపు యువతకుచక్కని అవకాశం కల్పిస్తున్నట్లు కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం పత్రికా ప్రకటనలో తెలిపారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం సహకారంతో ప్రపంచతెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్లో 28,29వ తేదీల్లోజరగబోవు "జాతీయ తెలుగు యువ రచయితల సమావేశాల్లో" రెండు రోజుల శిక్షణ శిబిరంలో పాల్గొన్నందుకు అవకాశం కల్పిస్తున్నారు.ఈ శిక్షణ శిబిరంలోపద్య రచన, వచన కవిత, నవల, గేయము, నాటకము,వ్యాసరచన మొదలగు ప్రక్రియలో ప్రసిద్ధ రచయితలతో శిక్షణ ఇప్పించడమే కాకుండా కవి సమ్మేళనాలలో పాల్గొని ప్రశంసా పత్రము జ్ఞాపిక, సత్కారం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సాహిత్య అభిలాష గల యువకులందరూ వినియోగించు కోవాలని ఆయన కోరారు. ప్రధాన కార్యదర్శి, జి.వి.పూర్ణచంద్ ని 9440172642 సంప్రదించాలని కోరారు.

## నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ ఇంటర్మీడియట్ బోర్డు నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నిధి మీనాకు కడప జిల్లా ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా సెక్రటరీ చెప్పలి రాజారావు శుభాకాంక్షలు తెలి పారు కమిషనర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదు పాయాలతో పాటు, కళాశాలల్లో ఖాళీలుగా ఉన్న అధ్యాపకుల పోస్టులు వెంటనే భర్తీ చేసి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ముందు ఉంటారని ఆకాంక్షిస్తున్నాము, ప్రతి కాలేజీలో బోధన బోధనేతర సిబ్బంది కొరత లేకుండా చూడాలని పిల్లలకు మధ్యాహ్నం భోజనం, పాఠ్యపుస్తకాలు, వెంటనే అందించాలని తెలిపారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్ష పదవికి పల్లా శ్రీనివాసరావు వన్నె తెస్తారు

### పి.సురేంద్ర యాదవ్



కురబలకోట,మేజర్ న్యూస్ : ఇటీవల తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షు డిగా నియమితు లైన పల్లా శ్రీనివాసరావు యాదవ్‌ని టిడిపి రాజంపేట పార్ల మెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పల్లా శ్రీనివాసరావు అహర్ని శలు శ్రమించారన్నారు. ఆయన సమర్థతను గుర్తించి టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియ మించడం శుభసూచకమన్నారు.ఒక బీసీ ఎమ్మెల్యేని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుం దన్నారు. దీనిని బట్టి బీసీలకు తెలుగుదేశం పార్టీ ఎంత ప్రాధాన్యతనిస్తుందో అర్థం చేసుకోవచ్చు నన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్ష పదవికి పల్లా శ్రీనివాసరావు వన్నె తీసుకొస్తా రన్నారు. ఆయన ఆధ్వర్యంలో పార్టీ మరింత బలీయమైన శక్తిగా తయారవుతుందని ధీమా వ్యక్తం చేశారు.2024 ఎన్నికల్లో బీసీలంతా కలిసి కట్టుగా కూటమి అభ్యర్థుల విజయం కోసం పని చేశారని, భవిష్యత్తులోనూ బీసీలంతా కూటమి వెంటే నడుస్తారని ఆయన స్పష్టం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో పల్లా శ్రీనివాసరావు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు.

## పుస్తకాలతో స్నేహం చేస్తే ఉజ్వల భవిష్యత్తు



పుల్లంపేట, మేజర్ న్యూస్ మండల పరిధిలోని టీ. కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా హిందీ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు ఈ కార్య క్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.బబిత అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా గ్రామ పెద్ద టిడిపి మండల ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు సెల్ ఫోన్లతో కాకుండా పుస్తకాలతో ఎక్కువ సమయం గడిపితే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. వచ్చే మార్చిలో జరగ బోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.బబిత మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థుల కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారెడ్డి, సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, గిరిధర్, శామీర్ హుస్సేన్, రమణయ్య పాల్గొన్నారు.

## మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు అరుదైన గౌరవం



కురబలకోట,మేజర్ న్యూస్ : ఇంజనీరింగ్,సాంకేతిక విద్యలో సరి కొత్త ఒరవడిని సృష్టిస్తున్న మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)కు అరుదైన గౌరవం దక్కిందని, జాతీయస్థాయిలో టాప్ 20 కళాశాలగా (ఏఏఏ) రేటింగ్ లభిం చిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎన్.పి.టి.ఈ.ఎల్ వారు ఆన్లైన్‌లో జనవరి – ఏప్రిల్ 2024 సెషన్లలో నిర్వహించిన పరీక్షలలో కళాశాల విద్యార్థులు అధ్యాపకులు మొత్తం 4858 సర్టిఫికెట్ కోర్సులకు హాజరు కాగా అందులో 3463 ప్రతిభ కనపరిచి జాతీయస్థాయిలో ఎన్.పి.టి.ఈ.ఎల్ సర్టిఫికెట్‌ను పొందడమే కాక,కళాశాలకు ఏఏఏ రేటింగుతోపాటు టాప్ 20లో మిట్స్ కళాశాలకు గుర్తింపును అందించినట్లు ఆయన తెలిపారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టి ట్యూట్ అఫ్ టెక్నాలజీ మద్రాస్ లో జరిగిన అవార్డుల కార్యక్రమంలో కళాశాల మెకానికల్ ప్రొఫెసర్ డాక్టర్ పృధ్విరాజన్ ఈ అవార్డును అందుకున్నట్లు ఆయన అన్నారు. కళాశాలకు ఎన్‌పిటిఈఎల్ వారు అందించిన ఈ గుర్తింపుకు కృషి చేసిన విద్యార్థులు, అధ్యాపకులు చేసిన కృషికి కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి విద్యార్థులు అధ్యాపకులకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కృతజ్ఞతలు తెలిపారు.

## రథంపై ఊరేగుతున్న వెంకటేశ్వరుడు శ్రీదేవి భూదేవి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ తీవ్రతంపై శ్రీనారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సతీ సమేతంగా వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి రథంపై ఊరేగించారు శనివారం జమ్మలమడుగు లో శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో టిటిడి శ్రీవారి సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల పౌర్ణమి రోజు శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను టేకు రథముపై ఆసీనులు గావించి గర్భగుడి చుట్టూ ప్రాకార మహోత్స వము కన్నుల పండుగగా జరిగినది. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిగినది. కార్యక్రమంలో టిటిడి ఇన్స్పెక్టర్ మోహన్, అర్చకులు శ్రీనాథ స్వామి, శ్రీవారి సేవ సమితి ప్రధాన కార్యదర్శి వెంకట కృష్ణుడు, కోశాధికారి గుర్రం శ్రీనివాసులు కార్యవర్గ సభ్యులు గంగనబోయిన రాధాకృష్ణ, నందీశ్వరయ్య, సురేష్ శంకరయ్య, సుధాకర్, రామ చౌదయ్య భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమనీయం శ్రీ సీతారామ పౌర్ణమి పరిణయం



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా శనివారం ఆలయ అర్చక బృందం పర్యవేక్షణలో సీతారామ కళ్యాణం నిర్వహించారు. ముందుగా ఆలయ పర్యవేక్షకులు ఆలయ మంటపాన్ని పచ్చటి మామిడి తోరణాలతో అరటి పిలకలతో పుష్పాలతో ఆలయానికి వచ్చిన భక్తులకు ఆధ్యాత్మిక భావనలు చిగురించే విధంగా అత్యద్భుతంగా అలంకరించడం జరిగింది. సీతారామ ఉత్సవమూర్తులను నూతన వస్త్రాలతో వివిధ రకాల ఆభరణాలతో పుష్పాలతో చూడముచ్చట గొలుపు విధంగా అర్చకులు అలంకరించి కల్యాణానికి ముస్తాబు చేసిన కళ్యాణ వేదిక పైన ఆసీన్లను గావించారు. పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో ఆలయ స్వస్తి పుణ్యావాచనము, విశ్వక్సేనుని ఆరాధన, కోదండ రామస్వామికి నూతన యజ్ఞోపవీత ధారణ, కంకణ ధారణ, మధుపర్కము, కళ్యాణంలోని ప్రధాన ఘట్టమైన జిలకర బెల్లం లగ్నం, స్వామి అమ్మవార్ల యొక్క వంశవృక్ష ప్రకరణ, కన్యాదానము, లోక కళ్యాణార్థం మహా సంకల్పము, మహా కలశ పూజ, మాంగల్య పూజ తదితర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, కళ్యాణ ఘడియలు సమీపిస్తూ ఉండటంతో పరమ పవిత్రమైన శ్రీ రామచంద్రుడి కరముల స్పర్శతో లోకమాత అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి ఆది మధ్యంత స్వరూపిణి అయిన అయోనిజ( సీతాదేవి) మెడలో భక్తుల సమక్షంలో మంగళ వాయిద్యాల నడుమ మాంగళ్యధారణ గావించారు. శనివారం కావడం చేత పలు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి స్వామి వారి పౌర్ణమి కళ్యాణంలో పాల్గొని అర్చకులు నిర్వహించే పూజా కార్యక్రమాలను నేత్రానంతపర్వంగా తిలకించి రామ నామాలు జపిస్తూ భక్తి పారవశ్యంలో తన్మయత్వం పొందారు. వారి వారి గోత్రనామాలతో శ్రీ కోదండరామ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి చరితార్థులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయ సిబ్బంది నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులందరూ విరివిగా పాల్గొన్నారు.



# పాడా బిల్లుల పరిస్థితి ఏంటని నిలదీయండి

మొదటి పేజీ తరువాయి

పలుకుతున్నారని రాష్ట్రంలో ఇంత వ్యతిరేకతలోనూ 60 వేల పైగా మెజారిటీ ఇచ్చారంటే ఏ మేరకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబం పైన అభిమానం ఉందో అర్థమవుతుందని ప్రాణాలకు తెగించి పోరాడుతూ జగన్ రెడ్డి ని ఈ ప్రాంత వాసులు నెత్తిన పెట్టుకుంటున్న జగన్మోహన్ రెడ్డి మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విషయం అర్థం అవు తుందన్నారు. ఇప్పటికైనా పులివెందుల నాయకులు వాస్తవాలు గ్రహించి ఈరోజు పులివెందుల పర్యటనకు వస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మా పరిస్థితి ఏంటి అంటూ నిలదీయాలని కోరారు. బిల్లులు మంజూరు చేయక ఇబ్బంది పడుతున్న పులివెందుల వాసులకు లక్షల కోట్లు అక్రమాస్తుల సంపాదించిన జగన్మోహన్ రెడ్డి స్వయంగా 700 కోట్లు ఇచ్చి బిల్లులైన సమయంలో వాటిని తీసుకోవాలని అప్పుడు ప్రత్యర్థిగా జగన్మోహన్ రెడ్డిని అభినందిస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి మా మీద కక్ష సాధింపు చేసినట్లు మేము చేయమని ఎందుకంటే పులివెందుల నాయకులు కూడా మా ప్రాంత వాసులనని అందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పాడాలో జరిగిన పనుల యొక్క బిల్లులను నిలిపివేయకుండా మంజూరు చేశారని సిఫారసు కూడా చేస్తామన్నారు. పులివెందుల ప్రజలకు జగన్మోహన్ రెడ్డి మీద అభిమానం ఉంది కానీ పులివెందుల ప్రజల మీద జగన్మోహన్ రెడ్డికి అభిమానం లేదని కేవలం తన సొంత అక్రమార్జన సంపాదనకే ప్రాముఖ్యతను ఇస్తున్నాడని ఆ విషయాన్ని గ్రహించాలని పులివెందుల వాసులను ఆయన కోరారు

# సీఎం చంద్రబాబు ప్రజారంజక పాలన అందిస్తారు

## టిడిపి యువ నాయకులు బండి పవన్ కుమార్



మదనపల్లె, మేజర్‌న్యూస్: ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మదనపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రజారంజకమైన పాలన అందిస్తారని మదనపల్లి పట్టణం, నీరుగట్టువారి పల్లికి చెందిన టిడిపి యువ నాయకుడు బండి పవన్ కుమార్ కితాబునిచ్చారు. శనివారం మూడవ వార్డు సచివాలయంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటాలను పవన్‌కుమార్ పార్టీ నాయకులతో కలిసి అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వైకాపా రాక్షస పాలన నుండి రాష్ట్ర ప్రజలకు విముక్తి కల్పించేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. తెలుగు దేశం, జనసేన, బీజేపీ పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చి రాష్ట్రాన్ని వైకాపా నుండి కాపాడడంలో సఫలీకృతులయ్యారన్నారు. ఇదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పాలన కొనసాగిస్తారన్నారు. ఇక మదనపల్లి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అభివృద్ధి చేస్తారని, ముఖ్యంగా చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తారన్నారు.

# రాజంపేటలో మట్టి మాఫియా జోరు

మొదటి పేజీ తరువాయి



నిలిచిన అధికారులు భారీగానే వెనకేసుకున్నారని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు.

### అధికారుల అండదండతోనే అక్రమ మట్టి రవాణా

అధికారుల అండదండలతోనే అక్రమ మట్టి రవాణా యదేచ్ఛగా కొనసాగుతుందని, గత ప్రభుత్వంలో దోచుకున్నది చాలక ఇప్పుడు కూడా మట్టి మాఫియా పేట్రేగిపోతుంటే అధికారులు నిద్రపోతూ వారికి మద్దతుగా నిలవడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్ సతీష్ కుమార్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తిగా రెవెన్యూ మైన్స్ అధికారుల కనుసన్నలలో మట్టి మాఫియా రెచ్చిపోతుందని, ఎమ్మార్వో,వీఆర్వో మిగతా అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని తక్షణమే జిల్లా స్థాయి అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు

జాతీయ రహదారిపై యదేచ్ఛగా మట్టి మాఫియా అక్రమ మట్టి రవాణాను కొనసాగిస్తున్న పట్టించుకోని అధికారులపై ఊటుకూరు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసి రాస్తారోకో నిర్వహించారు.అక్రమంగా తరలిస్తున్న మట్టి టిప్పర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు.మట్టి తరలించేందుకు సరైన ధ్రువ పత్రాలు లేకపోవడంతో హైవేపై లారీలను నిలిపివేసి డ్రైవర్ల అడ్డుకున్నారు. పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో లను గ్రామస్తులు నిలదీశారు.గంటలోపు న్యాయం జరగకపోతే, ధర్నాకు దిగుతామని పంచాయతీ సెక్రెటరీ ని గ్రామస్తులు హెచ్చరించి రాస్తారోకో నిర్వహించారు. ఎమ్మార్వో, ఆర్డీవో, సంబంధిత అధికారులు ఎవరు కూడా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరి అక్రమ మట్టి రవాణాపై ప్రజల స్పందిస్తున్నారు కానీ అధికారులు మాత్రం ఎందుకు స్పందించడం లేదు ఎవరికి అంతుబట్టని విషయంగా మారింది. మరి ఉన్నతాధికారులైన ఈ మట్టి మాఫియా పై చర్యలు చేపడతారో లేక గత ప్రభుత్వంలో మాదిరిగానే ఇప్పుడు కూడా వారికి మద్దతుగా నిలుస్తారో చూడాలి.

# ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి యువ నాయకులు అభినేత్ర



ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రమాణ స్వీకారం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మంత్రి లోకేష్ బాబుని రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు జనార్ధన్ నీ ఉమ్మడి కడప జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అభినేత్ర మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఉమ్మడి కడప జిల్లాస్థాయిలో ఉపాధ్యక్షులుగాను రాజంపేట తెలుగు యువత నాయకులుగాను తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీ రాజకీయ నేపథ్యం ఉన్న చంద్రబాబు వీరాభిమాని వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి చంద్రబాబుకి కీర్తి ప్రతిష్టలు కనపరిచిన యువ నాయకుడు అభినేత్రకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ బాబు ఆశీర్వాదాలు ఉన్న అభినేత్రకి గుర్తింపు ఉన్న చైర్మన్ లేదా గుర్తింపు ఉన్న నామినేటెడ్ పదవి వరించనుందని అధినాయకత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన అభినేత్రనీ గుర్తించారని పదవి రావడం ఖాయమని పలువురు టిడిపి శ్రేణులు అభినేత్ర అభిమానులు దళిత నాయకులు ఆకాంక్ష వ్యక్తం చేస్తుండడం గమనార్హం

# డయేరియా ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

జమ్మలమడుగు మేజర్ న్యూస్ : డయేరియా ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు శనివారం మున్సిపల్ కార్యాలయంలో డయేరియాపై అవగాహన కల్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నగర పంచాయతీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డయేరియా ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా సెక్రటరీస్ అందరికీ తగు సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు మరియు వార్డులలో గల ప్రజలకు డయేరియా పై అవగాహన కల్పించవలసిందిగా తెలియజేయడమైనది. ఇండ్ల ముందు పరిశుభ్రత పాటించవలసినదిగా తెలియజేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ మీటింగ్ నందు ఈ కార్యక్రమంలో డి.ఇ. బాల మళ్ళేశ్వర్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు సెక్రెటరీస్ పాల్గొన్నారు.



సూర్య www.SURYAA.com 23 ఆదివారం, జూన్ 2024

# గోమాతకు ఘనంగా పుట్టినరోజు వేడుకలు

## కుటుంబంలో ఒకరిగా చూసుకుంటున్న కమలాపురం కుటుంబం

## స్థానికుల సమక్షంలో జన్మదిన వేడుకలు...హర్షం వ్యక్తం చేస్తున్న పలువురు



పుల్లంపేట, మేజర్ న్యూస్ ప్రస్తుత పరిస్థితుల్లో సొంత బిడ్డలని చూసుకునేందుకు కష్టపడుతూ అనేక ఇబ్బందులు పడుతున్న సమయాలలో గోమాతను కుటుంబ సభ్యులుగా చూసుకుంటూ, గోమాత పిల్లలను కూడా తమ పిల్లల మాదిరిగా ఎటువంటి ఇబ్బంది లేకుండా, స్వచ్ఛమైన వాతావరణం లో పెంచుతూ గోమాత గొప్పతనాన్ని అందరికీ చాటి చెబుతున్నారు పుల్లంపేటకు చెందిన కమలాపురం మనోహర్ రెడ్డి. ప్రముఖ గో రక్షక సభ్యుడిగా కొనసాగుతున్న ఆయన శనివారం నాడు తమ పెంచుకుంటున్న గోమాతకు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. భవాని అనే గోమాతకు శనివారం నాడు జన్మదిన వేడుకలు నిర్వహించి, కేక్ కట్ చేసి చుట్టుపక్కల వారితో సహా అందరికీ స్వీట్లు పంచిపెట్టి గోమాత కూడా తమ కుటుంబ సభ్యులే అని వేడుకలు నిర్వహించారు. చుట్టుపక్కల వారు గ్రామ ప్రజలకు కూడా ఈ వేడుకలకు హాజరై గోమాత గొప్పతనాన్ని వివరిస్తూ వేడుకలలో పాల్గొన్నారు. హిందువులకు ఎంతో పవిత్రమైన గోమాతను తమ కుటుంబ సభ్యులుగా చూసుకుంటూ కమలాపురం మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా హిందువులందరూ గోమాత యొక్క గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకొని అమ్మ వంటి గోమాతకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని, గోమాతలను రక్షించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పలువురు కోరారు. ఈ సందర్భంగా జిల్లా గోరక్షక్ ప్రముక్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గోమాత అంటే అమ్మతో సమానమని, పురాతన కాలం నుండి హిందువులకు ఎంతో పవిత్రమైన గోమాతను పూజిస్తే ఇంటిలో ఉన్న సకల ఇబ్బందులు తొలగిపోతాయని, ప్రస్తుతం ఆధునిక సమాజంలో గోమాతను పట్టించుకునేందుకు చాలామందికి సమయం ఉండడం లేదని, మన తల్లి ఎలాంటిదో అలాగే గోమాత కూడా అమ్మలాంటిదేనని, మరి అమ్మను పూజిస్తే సకల దేవతలను పూజించినట్లేనని, అందుకే తాము గోమాతలను ఎంతో శ్రద్ధగా ఆహ్లాద వాతావరణంలో ప్రత్యేక ప్రదేశాన్ని ఏర్పాటు చేసి గోమాతలను పూజిస్తున్నామని, శనివారం తమ కుటుంబ సభ్యులైన భవాని (గోమాత) పుట్టినరోజు కావడంతో అందరినీ పిలిచి తమ పిల్లల పుట్టిన రోజు వేడుకల మాదిరే ఘనంగా వేడుకలు నిర్వహించామని, భవిష్యత్తులో కూడా గోమాతలను రక్షించేందుకు, వాటిని సంరక్షించేందుకు అండగా నిలుస్తామని, అలాగే హిందువులైన ప్రతి ఒక్కరు గోమాతల రక్షణకు వాటి సంరక్షణకు నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసిన ఎమ్మెల్యే ఆది, భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు ఎమ్మెల్యే చరిత్రలో ఆదినారాయణ రెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దేవగుడి భూపేష్ రెడ్డిలు శనివారం ఉప ముఖ్య మంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణబి వృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్‌ను తన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ప్రభుత్వ మంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి అవసరమయ్యే అన్ని రకాల సంక్షేమ ఫలాలను తీసుకురావాలని కోరారు. పవన్ కళ్యాణ్ నియోజకవర్గం పై పలు విషయాలు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అని అడిగి తెలుసుకున్నారు అనంతరం డిప్యూటీ సీఎంకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి హయాంలో జరిగిన అవినీతి వెలికి తీయాలి

## పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన అవినీతిని వెలికి తీయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతు గుంటరమేష్ నాయుడు డిమాండ్ చేశారు. శని వారం ఆయన బిజెపి కార్యాలయంలో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో జరిగిన అవినీతి అక్రమాల పైన సమగ్ర విచా రణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని బాధ్యులందరి పై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో మద్యం కుంభ కోణం విపరీ తంగా జరిగిందని, దేశంలోనే అతిపెద్ద కుంభకోణం ఏఅని,12 రూపాయలకు తయారై క్వాటర్ బాటిల్‌ను 200 రూపాయలకు అమ్మడం, అది కూడా డిజిటల్ కరెన్సీలో కాకుండా పూర్తిగా క్యాష్ రూపంలో తీసుకోవ డం, వీటన్నిటి వెనుక వేలాది కోట్ల రూపాయలు అక్రమాలు జరిగాయని, వీటన్నిటి పైన సిబిఐ చేత సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పైన చర్యలు తీసు కొని శిక్షించాలని బిజెపి డిమాండ్ చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఇసుక, మట్టి మాఫియా ప్రభుత్వ భూములు కబ్జాపైన సమగ్రవిచారణ జరిపి బాధ్యు లైన రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులపై కఠినచర్యలు తీసు కోవాలని, రాజంపేటలో ఐదు సంవత్సరాల్లో విచ్చలవిడిగా ప్రభుత్వ భూములు అన్యక్రాంతం చేయడం, మంగంపేట వైరైటీస్‌లో విచ్చల విడిగా ముగ్గురాయిని వ్యాపారం చేసి కోట్ల రూపాయలు అవినీతి సొమ్ము కూడబెట్టు కున్న వెంకట రెడ్డి లాంటి అధికారులపైన కఠిన చర్యలు తీసుకోవాలని దాని పైన కూడా సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుకోగల ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శిలు రమణ జీకే నాగరాజు, బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బిజెపి యువమోర్చా మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్, బిజెపి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ పాల్గొన్నారు.

# వధూ వరులపై కత్తితో దాడి

మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : ప్రేమించి పెళ్లి చేసుకున్న వధూవరులపై అమ్మాయి తరపు కుటుంబీకులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. బి కొత్తకోటలో శనివారం సాయంత్రం తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి బాధితుల కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. హిందూపూర్ కు చెందిన దంపతులు జగదీష్ శైలజల కుమార్తె వాణి (21), బీ కొత్తకోట కరెంటు కాలనీకి చెందిన కే కార్తికేయ(28) గత రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వాణి తల్లి శైలజ తన భర్త జగదీష్ కి తెలియకుండా నెల రోజుల క్రితం కదిరిలోని ఓ ఆలయంలో వానిని కార్తికేయ కు ఇచ్చి దగ్గరుండి పెళ్లి చేసింది. ఈ విషయం ఇంట్లో తెలిసిపోవడంతో వాణి కుటుంబీకులు బీ కొత్తకోట లోని కరెంట్ కాలనీలో ఉన్న కార్తికేయ ఇంటికి శనివారం సాయంత్రం వచ్చి ఇంట్లో ఉన్న నూతన వధూవరులపై విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. వాణి మెడలోని తాళిబొట్టు తెంచి కార్తికేయ అడ్డుకోవడంతో కత్తితో పొడిచి అఘాయిత్యానికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన వధూవరులను కుటుంబీకులు చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసరంభాగం డాక్టర్లు మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో కోలుకుంటున్నారు. ఘటనపై బి కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..

# ప్లాస్టిక్ పైపులతో శబ్దపు గన్

## కొనేందుకు ఆసక్తి చూపుతున్న రైతులు, ప్రజలు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ మానవుని తెలివితేటలు రోజు రోజుకి వర్ణతీతంగా మారుతూ ఆలోచనలకి అంతు చిక్కకుండా పెరిగిపోతు ప్లాస్టిక్ పైపులతో శబ్దపు గన్ మహారాష్ట్ర వ్యక్తి తయారుచేసి పులివెందుల ప్రాంతంలో ఒక కొత్త పరికరాన్ని పరిచయం చేస్తూ ఆ పరికరాన్ని కోతుల బెడద ఎక్కువగా ఉన్నచోట ఈ శబ్దపు గన్ను ఉపయోగించడం వలన కోతుల బెడద ఉండదని. పొలాల వద్ద రైతులు కూడా ఈ శబ్దపు గన్ను ఉపయోగించ వచ్చునని ఈ పరికరాన్ని పులివెందుల వాసులకు కొనుగోలు చేయించడంతో పట్టణ ప్రజలు ఎక్కువగా మక్కువ చూపారు. ఒకప్పుడు తోటల వద్ద పందుల బెడద, పక్షుల బెడద పోతుల బెడద నుండి రైతులు పంట పొలాలను కాపాడుకు నేందుకు డబ్బాలో రాళ్లు వేసి శబ్దం చేసేవారు. కళ్యాణి కట్టేతో కొట్టి శబ్దం చేసి వాటిని తోలేవారు. కాలక్రమేనా అవి పోయి ఎయిర్ గన్‌లు వచ్చాయి దానితో వీటిని శబ్దం చేసి దానితో వీటిని శబ్దం చేసి పారదోలేవారు. వాడి కూడా అవి భయపడకుండా పంట పొలాలను చేస్తుండడంతో కొంత మంది పైపులతో నిన్ను తలముగా శబ్దం వచ్చే గన్ తయారు చేశారు. ఆ పైపులలో నిమ్మ, మామిడి, మాగబెట్టే కార్పెట్ ముక్కలను ఆ పైపులో వేసి పైపు కింద ఏర్పాటుచేసిన లాస్ట్ లైటర్ ఒత్తితే భయంకరమైన శబ్దం రావడంతో రైతులు, ప్రజలు శబ్దం వచ్చే గన్ పై మక్కువ చూపి ఎక్కువ కొనుగోలు చేస్తున్నారు. పైపులతో తయారుచేసిన పైపుల గన్ 200 రూపా యలు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. ఈ పైపులలో నుండి వచ్చే శబ్దానికి అడవి జంతువులు పక్షులు పారిపోతాయని నమ్మకంతో రైతులు కొనుగోలు చేస్తున్నారు. పట్టణ ప్రజలు నిద్ర పైకి వచ్చే కోతులను బెదిరించేందుకు అవి ఎక్కువగా కొనుగోలు చేస్తు న్నారు. ఆ పైపుల నుండి వచ్చే శబ్దానికి కోతులు పారిపోతాయని వారు నమ్మ కంతో వాటిని కొనుగోలు చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే మానవుని మేధస్సు ఎంత పెరిగిపోయిందని అర్థమవుతుంది.

# 24న సాధారణ సమావేశం

కమలాపురం మేజర్ న్యూస్ నగర పంచాయతీ నందు ఛైర్ పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం జరుగునని కమలాపురం నగర పంచాయతీ కమిషనర్ రాముడు అన్నారు, ఈ సందర్భంగా విలేకరులకు ఆయన ఇచ్చిన వివరాల మేరకు 24,06,2024వ తేదిన సోమవారము ఉదయం 11:00 గంటలకు సాధారణ సమావేశము జరుగును, ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా కమలాపురం శాసనసభ్యుడు పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి పాల్గొంటారు కావున సదరు సమావేశమునకు వైస్ చైర్పర్సన్‌లు, కోఆప్షను సభ్యులు మరియు వార్డు కౌన్సిలర్లు అందరూ హాజరు కావాలని మరియు ఇన్డోర్, ఆవుట్డోర్ మునిసిపల్ సిబ్బంది హాజరు కావాలని తెలిపారు.

# మరోసారి టెట్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహించాలి

## విద్యాశాఖా మంత్రికి విన్నవించిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ అత్యధిక పోస్టులతో డీఎస్సీ విడుదల చేసినందున నిరుద్యోగ ఉపాధ్యాయులకు అవకాశం వచ్చే విధంగా మరోసారి టెట్ ఉపా ధ్యాయ అర్హత పరీక్ష నిర్వహించాలని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి విద్యాశాఖా మంత్రికి కలిసి విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్య క్రమంలో భాగంగా కంచర్ల శ్రీకాంత్, చిరంజీవి మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు, మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించిన త్వరలోనే ప్రభుత్వానికి సిఫార్సు చేసి టెట్ ఉపాధ్యాయ పరీక్షలు నిర్వహిం చేందుకు చర్యలు తీసుకునే విధంగా చేపడతామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్త దాత విజయీభవ



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు లోని ప్రముఖ హాస్పిటల్ లో "సంపూర్ణ" అనే మహిళ కు ఆపరేషను కోసం రక్తం అవసరం అవ్వడం తో వారి కుటుంబ సభ్యులూ "యువ బ్లడ్ డోనార్స్ ఆర్గనైజేషన్ సంస్థ" నీ సంప్రదించగా."యువ బ్లడ్ డోనార్స్ ఆర్గనైజేషన్ సంస్థ" సభ్యుడు అయిన చంటి ముందుకు వచ్చి రక్త దానం చేయడం జరిగింది. రక్తం కావాలి అనగానే మీరు ముందుకు వచ్చి రక్తదానం చేసినందుకు పేషంట్ బంధువులు యువ బ్లడ్ సంస్థ కి ధన్యవాదాలు తెలియచేశారు.రక్త దానం చేయండి ప్రాణ దాతలు కండి అని అధ్యక్షుడు గురుప్రసాద్ కార్యదర్శి సురేంద్ర యువతవకు పిలుపు నిచ్చారు.

## వార్డులలోని సమస్యలపై సత్వరమే పరిష్కార మార్గం

### మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిది లోని వార్డులలో నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కార మార్గాలు చూపించాలని మునిసిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ లు అధికారులకు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక సుజాత హాల్ వెనుక వైపు ఉన్న ప్రశాంత్ నగర్ కాలనీ నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు వీధి దీపాల సమస్యలను ప్రజలు వైఎస్ మనోహర్ రెడ్డి దృష్టి కి తీసుకురాగా వాటిని పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియచేశారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల పట్టణ పరిధిలో ఏ సమస్య తలెత్తిన మా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కార మార్గాలు చూపేందుకు కృషి చేస్తామని పట్టణ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, జేసియస్ ఇన్‌ఛార్జి పార్నపల్లి కిషోర్, వైఎస్సార్సీపీ నాయకులు రంగాపురం మధు తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదం కారణంగా రైతుపై దాడి



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : భూ వివాదం కారణంగా రైతుపై ప్రత్యర్థులు కర్రలు ఇనపరాట్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. బాధ్యత రైతు పిటిఎం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని పత్తికోట పంచాయతీ, ముంత గోగుల పల్లెకు చెందిన రైతు రాజన్న (61), కి ఊరికి సమీపంలో తన వారసత్వంగా వస్తున్న ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. పొలంలో శనివారం కూలీలతో కలసి వేరుశనగ విత్తనాలు విత్తుతుండగా, పొరుగు పొలానికి చెందిన కృష్ణ కుమార్, సర్వేశ లు భూమిలో వాటాలు పంచి విత్తనాలు విత్తలని అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య గొడవ జరిగి తార స్థాయికి చేరింది. ఆగ్రహించిన కృష్ణ కుమార్ వర్గీయులు రాజన్న పై కర్రలు ఇనుపరాట్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితున్ని కుటుంబీకులు బాదితున్ని బి కొత్తకోటకు తరలించి, ప్రధమ చికిత్సల అనంతరం అక్కడి నుంచి మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటున్నాడు. ఘటనపై పేటీఎం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పౌర్ణమి సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : స్థానిక టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ చిన్నమ్మ తల్లి పెద్దమ్మతల్లి చెట్టు వద్ద పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం సందర్భంగా స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద స్వీటు బెల్లం పాయసం. వైట్ రైస్. ఆకుకూర పప్పు. పెరుగన్నం. మామిడికాయ చెట్నీ. మంచి రుచికరమైన భోజనాన్ని అందజేశారు.

## రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవకులుగా పని చేయాలి



ముద్దనూరు, మేజర్‌న్యూస్ : మండలం లోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆర్బికె సిబ్బందితో వేరుశనగ విత్తన పంపిణీ మరియు పప్పు ధాన్యాల విత్తనాల రిజిస్ట్రేషన్ కొరకు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వేరుశెనగ విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకుని డబ్బులు చెల్లించిన రైతులకు సోమవారం నుండి వేరుశనగ కాయలను పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఖరీఫ్ లో సాగుచేసే పప్పుదినుసుల పంటలు అయిన కంది ,మినుము,పెసర విత్తనాలను ప్రభుత్వం 30% రాయితీ పైన రైతులకి అందించేందుకు విధి విధానాలు ఉన్నతాధికారుల నుండి సంబంధించిన ఉత్తర్వులు వచ్చాయని తెలిపారు. కావున ఆర్బికె సిబ్బందికి ఆయా గ్రామాల్లో పప్పు దినుసులు సాగు చేసే రైతులను గుర్తించి అటువంటి వారికి 30% రాయితీ పైన అందించేందుకు రిజిస్ట్రేషన్ పక్రియ చేయాలని కోరారు. అలాగే రైతుల పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి ప్రయోగ శాలకు పంపాలని కోరారు. మండలానికి 560 మట్టి నమూనాలు సేకరించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చి ఉన్నారని తెలిపారు. ఆర్బికె సిబ్బంది దృఢ సంకల్పం తో నమూనాలు సేకరించాలని తెలిపారు. మట్టి నమూనాల ప్రాముఖ్యత మరియు వాటి ప్రాధాన్యత గురించి రైతులకు వివరించాలని కోరారు. ప్రతి పథకాన్ని రైతుల ముంగిటకు తీసుకెళ్లే విధముగా అంకితభావంతో సిబ్బంది పని చేయాలని సూచించారు. రైతులకు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ సేవకులుగా పని చేసి మంచి అధికారులుగా గుర్తింపు పొందాలని కోరారు. తదుపరి రైతు భరోసా మాస పత్రిక పుస్తకాలను ఆర్బికె సిబ్బందికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బికె సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులకు ఫిజియోథెరపీపై అవగాహన



ఖాజీపేట, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం రోజున హైదరాబాద్ కు చెందిన నిజాం ఫిజియో థెరపీ మెడికల్ క్యాంపుకు చెందిన ఫిజియోథెరపిస్టు లు రమేష్ వెంకట రమణలు ఖాజీపేట మండలంలోని అన్ని పాఠశాలల్లో ని ప్రధానోపాధ్యాయులకు ఫిజియోథెరపీ గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖాజీపేట మండలం విద్యాశాఖ అధికారులు నాగస్వర్ణ లత సత్య నాగరాజులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్టు లు రమేష్ వెంకటరమణ లు మాట్లాడుతూ తలనొప్పి మెడ నొప్పి వెన్నునొప్పి భుజాలు నొప్పి పెరాలసిస్ వంటి వాటికి ఎటువంటి వ్యాయామం అవసరమొ అంతేకాకుండా మొబైల్ వాడడం వలన జరిగే నష్టాలు గురించి అటువంటి విషయాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో భవిత కేంద్ర సిబ్బంది అనురాధ, నిర్మల, రాణి , సిఆర్పి ఆశీర్వాదం, ఎం ఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దశరథ మహారాజ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



చక్రాయ పేట, మేజర్‌న్యూస్: దశరథ మహారాజుస్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అన్నదానం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహకులు పేర్కొన్నారు. కడప జిల్లా చక్రాయపేట మండలం రాయచోటి వేంపల్లి మెయిన్ రోడ్డు దేవరగుట్టపల్లి నాగుల గుట్టపల్లి మధ్యలోత్రేత యుగంలో వెలసిన భగవంతుడైన శ్రీరామచంద్రుని తల్లిదండ్రులు కౌసల్య సుమిత్ర కైకేయి శ్రీ దశరథ మహారాజు దేవస్థానం నందు అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రతి శనివారం అన్నదానం జరుగుతుంది ఈ కార్యక్రమానికి స్వామివారి అన్న ప్రసాదం దాత బురుజు పల్లె సర్పంచ్ గంగయ్య ఆలయ ధర్మకర్త రామసుబ్బయ్య మాజీ సర్పంచ్ సుబ్బరామయ్య మరియు భక్తులందరూ పాల్గొన్నారు .ఈ కార్యక్రమాలని దశరథ మహా రాజు స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్నవి. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి అధికారులతో సమావేశం



చక్రాయపేట మేజర్‌న్యూస్: పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో ఆధ్వర్యంలో తాసిల్దార్, వైద్య అధికారులు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు, వెలుగు ఏపీఎం, సమావేశమునకు హాజరై జాగ్రత్తలు శానిటేషన్ ప్రోగ్రాములు ముందు జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని జారీ చేయడమైనది సూచనలు అధికారులకు జారీ చేయడమైనది మరియు ఉన్న స్పందన కార్యక్రమమును ప్రభుత్వము రద్దుచేసి పబ్లిక్ గ్రీవెన్స్ రీ డ్రెస్సెస్ సిస్టం, ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ప్రతి సోమవారం ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు సోమవారము నిర్వహించాస్తామని కావున అధికారులు సమయపాలన పాటించాలనాలని ఎంపీడీవో తెలిపారు.

## పొదుపుతూనే సంఘాల అభివృద్ధి



చిన్నమండెం మేజర్‌న్యూస్ : పొదుపుతోనే సంఘాలు అభివృద్ధి బాటలో నడుస్తాయని వెలుగు సిసి రమణ తెలిపారు మండల పరిధిలోని మల్లూరు అమ్మ గుడి వద్ద శనివారం గ్రామ సమైక్య ఆధ్వర్యంలో వార్షిక మహాసభ నిర్వహించారు అందర్నీ ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ప్రతి ఒక్కరు సకాలంలో తీసుకున్న అప్పులు తెలిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని సిసి రమణ అన్నారు గత రెండు సంవత్సరాలుగా సంఘాల్లో గ్రూప్ లీడర్లుగా ఉన్నటువంటి లీడర్లను మార్చడం జరిగిందని ఆయన అన్నారు రెండు సంవత్సరాలకు ఒకసారి ఇలా మార్పు జరపడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సమైక్య అధ్యక్షులు కార్యదర్శులు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికే సాధ్యం

## కోటపాటి సుబ్బమ్మ



సిద్ధవటం మేజర్‌న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యమని వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర అభివృద్ధి 10 సంవత్సరాలు వెనుకబడిందని పక్క రాష్ట్రాలు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా మన రాష్ట్రంపై ఏపీ అభివృద్ధిలో లేదు రోడ్లు గుంతలమయం అయిపోయాయని తెలంగాణలో ఉన్న ప్రజా ప్రతినిధులు మన రాష్ట్రంపై కామెంట్లు చేశారని నూతనంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అమరావతి అభివృద్ధి శరవేగంగా సాగుతుందని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ కోటిపాటి సుబ్బమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు వైసీపీ ప్రభుత్వంలో జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ పై వైసిపి ప్రజా ప్రతినిధులు అధికారం ఉంది కదా అని పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేసిన వారు ఈరోజు కంటికి కనబడలేదని వారి వ్యక్తిగత విషయాలు మూడు పెళ్లిళ్ల వ్యవహారం పదే పదే చెప్పడం దిగజారుడు రాజకీయాల చేశారని ఆమె అన్నారు త్వరలో మా కార్యకర్తలతో మాట్లాడి కూటమి ప్రభుత్వంలో ఆ పార్టీ పెద్దల సమక్షంలో పార్టీలో చేరబోతున్నట్లు అన్నారు నారా చంద్రబాబునాయుడు శ్రీమతి పై అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన వ్యక్తులకు ఓటర్లు బ్రహ్మాండమైన తీర్పు ఇచ్చారని ఒక మహిళపై నోటికొచ్చినట్లు మాట్లాడడం వారి అహంకారానికి పార్టీ ప్రజల చేతిలో చిత్తుగా ఓడిపోయిందని అన్నారు రాబోయే స్థానిక ఎలక్షన్లో కూటమి ప్రభుత్వం ప్రభంజనం తప్పదని ఆమె అన్నారు

# ప్రభుత్వం మారినా కూడా సచివాలయాల భవనాలపై తొలగించని మాజీ సీఎం చిత్రం




ఖాజీపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేటలో అధికారుల తీరు ఏమాత్రం మారడం లేదు ప్రభుత్వం మారిన వారి వ్యవహారిక తీరును మార్చుకోవడం లేదు గత ప్రభుత్వం హయాంలో పనిచేసిన విధంగానే అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై మండలంలోని పలువురు ప్రజలు పెదవి విరుస్తున్నారు ఖాజీపేట మండలం పుల్లూరు సచివాలయ కార్యాలయంలో ఇంకా గత ప్రభుత్వ వాసనలే ఉన్నాయని పలువురు ప్రజలు వాపోతున్నారు పుల్లూరు సచివాలయ భవనం పైన ఇంకా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బొమ్మనె దర్శనమిస్తుందని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కూడ ఇంకా గత ప్రభుత్వం గుర్తులే దర్శనమిస్తున్నాయని పలువురు మండిపడుతున్నారు కావున ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి ప్రభుత్వ కార్యాలయాల లో మాజీ ముఖ్యమంత్రి కి సంబంధించినటువంటి ఫోటోలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండలంలోని పలువురు ప్రజలు కోరుతున్నారు.



# సమాజసేవలో వాసవి క్లబ్, వనిత క్లబ్ ముందుంటాయి

## పి.ఆర్.గుప్తా, తేజస్వి గుప్తాలు వెల్లడి



మదనపల్లె,మేజర్‌న్యూస్ : సమాజ సేవా కార్యక్రమాలో వాసవి క్లబ్,వనిత క్లబ్ ముందు వరుసలో ఉంటాయని ఆ క్లబ్స్ ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం మదనపల్లె వాసవి క్లబ్,వనిత క్లబ్ ఆధ్వర్యంలో జీఆర్టీ హైస్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు,ట్రాఫిక్ పోలీసులకు మాస్కులు, దుప్పట్లు, పుంగనూరు రోడ్డులోని శ్రీవరాల ఆంజనేయస్వామి ఆలయానికి వెయ్యి లీటర్ల వాటర్ ట్యాంకు వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.ఆర్.గుప్తా,గెస్ట్ ఆఫ్ హానర్ తేజస్వి గుప్తా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 2000 వేల క్లబ్స్ తమ సేవా కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తున్నాయన్నారు. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యామన్నారు. క్లబ్ సభ్యులు సేవా కార్యక్రమాలు తమ వంతు పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి జయచంద్ర,రీజనల్ సెక్రటరీ నరసింహులు గుప్త,నరేంద్ర కుమార్,మదనపల్లి వాసవి క్లబ్ అధ్యక్షులు శ్రీనాథ్,సెక్రటరీ అమరనాథ్,వనిత క్లబ్ అధ్యక్షులు ఏ.జ్యోతి,సెక్రటరీ జయశ్రీ,ట్రెజరర్ భాగ్యరేఖ, జిఆర్టి హైస్కూల్ లైజనింగ్ ఆఫీసర్ కామకోటి ప్రసాదరావు,ప్రధానోపాధ్యాయురాలు పద్మారాణి,జిల్లా అధికారులు,మదనపల్లె వాసవి,వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలకు దూరంగా ఉన్నా పోలీసులు వేధింపులు ఆగలేదు

## బాధితుడు సాయి నితిన్,అతని భార్య హిమజ వేడుకోలు




మదనపల్లె, మేజర్‌న్యూస్: గతంలో నేరాలు చేసిన మాట వాస్తవమేనని, అయితే మంచి జీవితాన్ని గడుపుదామని అనుకుంటున్నా పోలీసులు తమను చిత్రహింసలకు గురిచేస్తుండటంపై మదనపల్లె ప్రెస్ క్లబ్ ను బాధితుడు సాయి నితిన్ తన భార్య హిమజతో కలసి ఆశ్రయించాడు. అనంతపురం జిల్లా తనకల్లు మండలానికి చెందిన సాయి నితిన్ మూడేళ్ల కిందటి వరకూ జులాయిగా తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లను ఎన్నుకుని రాత్రి వేళల్లో దొంగతనం చేసేవాడన్నారు. అయితే రెండేళ్ల క్రితం దొంగతనాలు మానేసి మంచి జీవితం గడుపదామని అనుకుంటున్న తరుణంలో తిరుపతి పోలీసులు ఒకసారి, కర్ణాటక పోలీసులు ఒకసారి తనని స్టేషకు తీసుకువెళ్లి చిత్రహింసలకు గురిచేయడమే కాకుండా ఎడుమ కాలు మోకాలును విరగ్గొట్టారని అదేవిధంగా కటింగ్ బ్లేడుతో వెంట్రుకలు లాగడం, కాలి గోళ్లని పీకివెయ్యడం, సిగరెట్ లైటరుతో అరికాలిపై కాల్చడం వంటి చర్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భార్యకు సంబంధం లేకపోయినా మహిళ అని చూడకుండా స్టేషన్లో నిర్బందించి విచక్షణారహితంగా కొట్టారన్నారు. ఇటీవల మదనపల్లె ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ నుండీ తమ ఇంటికి ఇద్దరు కానిస్టేబుళు వచ్చి బలవంతంగా మదనపల్లెకు తీసుకువచ్చి రెండ్రోజులు పెట్టుకుని తాను కాదని విడిచి పెట్టడం జరిగిందన్నారు. దయచేసి పోలీసులు మానవతా దృక్పథంతో తన పట్ల సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని కోరారు.

# ముస్లిం వధువు వివాహానికి బీరువా వితరణ



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోయినా ఒక్కగానొక్క కుమార్తె పెళ్ళి చేయడానికి ఎన్నో యిబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి చేదోడుగా పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో బీరువా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటరీ తెలుగు దేశంపార్టీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి యమ్.మల్లికార్జున, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబుబ్ బాష, కడప పార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, కడప పార్లమెంటరీ తెలుగు దేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు డా.మచ్చా నాగభూషణం(అఖండ), షేక్ మొహిద్దిన్, గంగుల కృష్ణచైతన్యరెడ్డి, శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ మంత్రిని కలిసిన టిడిపి నాయకులు



పెద్దమండ్యం, మేజర్ న్యూస్ : రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ని శనివారం విజయవాడలో తంబళ్లపల్లి నియోజకవర్గం ఎన్నికల ప్రచార సమన్వయ కర్త సీడ్ మల్లికార్జున,జిల్లా టీడీపీ మాజీ ఉప అధ్యక్షులు ఎన్ విశ్వనాధ్ రెడ్డి, టీడీపీ మండల నాయకులు బుసిరెడ్డి నాగేశ్వర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాలేషా లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చము అందజేసి శాలువాతో సన్మానం చేసారు. అనంతరం తంబళ్లపల్లి నియోజకవర్గం అభివృద్ధిని, పెద్దమండ్యం మండలంలోని మండల సరిహద్దు రోడ్లు పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకొని పోయినట్లు వారు తెలిపారు. అందుకు అయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధ్యక్షులుగా గొర్రె శ్రీనివాసులు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధ్యక్షులుగా ప్రొద్దుటూరు నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులను నియమించినట్లు రాష్ట్ర హిందూ వాహిని జాతీయ అధ్యక్షులు రమేష్ చంద్ర దివేది తెలిపారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీ లోని జాతీయ కార్యాలయం నందు శ్రీనివాసులు సంస్థ గుర్తింపు కార్డు అందుకున్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ యోగి చేతుల మీదుగా గొర్రె శ్రీనివాసులు నియామక పత్రాలు అందుకోనున్నారు. తనను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించి నందుకు సంస్థ అధ్యక్షునికి సభ్యులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజులలో సంస్థ ద్వారా కార్యక్రమాలు చేపట్టి సంస్థ బలోపేత దిశగా ముందుకు వేస్తామని ఆయన పేర్కొన్నారు .

# నాణ్యమైన చీని మొక్కలకు ప్రసిద్ధి హిమకుంట్ల

## కుటీర పరిశ్రమగా చీని నర్సరీలు

## ఆరోగ్యమైన తల్లి మొక్కతో అంట్లు కట్టడం



సింహాద్రిపురం మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం సింహాద్రి పురం మండలం హిమకుంట్ల గ్రామం చీని మొక్కలకు ప్రసిద్ధి ఇక్కడ చీని నర్సరీలు కుటీర పరిశ్రమలలాగా ఉంటాయి .దాదాపుగా ప్రతిరైతు ఒక ఎకరా లేదా అర్ధ ఎకరాలో మొక్కలు ఉత్పత్తి చేస్తూ ఉంటారు.దీనికి ప్రధానకారణం మా గ్రామంలో కానీ చుట్టుపక్కల గ్రామాల్లో కానీ నర్సరీలు అభివృద్ధి కావడానికి మా గ్రామ రైతులవద్ద శ్రేష్ఠమైన తల్లి మొక్క లభిస్తుండడమే ప్రధాన కారణం అందరికి చీని తోటలు ఉన్నాయి. వాటిలోనుండి మేలైన ఆరోగ్యవంతమైన తల్లిమొక్కతో అంట్లు కట్టడం చేస్తారు. అలా కట్టడం వల్ల మంచి మొక్క ఉత్పత్తి అవుతుంది. ఇక్కడ కనిపించే మొక్కలు హిమకుంట్ల గ్రామంలో చాలా బాగా అభివృద్ధి చేస్తున్నారు. నాణ్యమైన, ఆరోగ్యవంతమైన తల్లి మొక్కతో అంట్లు కట్టడంవల్ల ఈ మొక్కల పై రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతారు. ఎందుకంటే ఈ మొక్కలు ఏపుగా పెరిగి విపరీతమైన కాపు కాస్తా యని రైతులంటున్నారు. నాటుకునేవారు ఎకరాకు 100 మొక్కలు నాటుకుంటే సేద్యాలు చేసుకునేందుకు వీలుగా ఉంటాయని గ్రామ నర్సరీ రైతులు అంటున్నారు. ఈ చీని చెట్ల కొమ్మలను కోడూరు తదితర ప్రాంతాల వారు వచ్చి కొమ్మలను కట్ చేసుకొని వెళ్లి అక్కడ అంట్లు కట్టుకొని వాటిని విక్రయించడం జరుగుతుందన్నారు. చీని మొక్కలు అంటే ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చేది సింహాద్రిపురం మండలంలో అన్ని గ్రామాలలో మొక్కలు పెట్టినా కూడా హిమకుంట్ల గ్రామం మొక్కలకు రైతులు ఆసక్తి చూపుతారు. సింహాద్రిపురం మండలంలో రైతులు ఎక్కువగా చీని సాగు పైనే మక్కువ చూపుతున్నారు. ఒకప్పుడు బావులలో నీరు తక్కువగా ఉన్నా కూడా వాటిని ఏమిటో విధంగా ట్యాంకర్లతో నీళ్లు తోలి బ్రతికించుకున్నారు. కానీ ఇప్పుడు నీళ్లు సమృద్ధిగా ఉండడంతో రైతులు చినిపైనే ఆసక్తి చూపుతున్నారు. త్రిప్పు పరికరాలు వచ్చినప్పుడు ఇంకా చీని మొక్కలు నాటడం ఎక్కువైంది అని రైతన్నలు అంటున్నారు. వంకలు వాగులలో సమృద్ధిగా నీరు ఉన్నందువలన పాత బావులలో మీరు వచ్చాయని, బోరు బావులు వేస్తే అక్కడ కూడా 500 లోపల నీళ్లు పడడంతో రైతులు చీని మొక్కలు నాటేందుకు ఆసక్తి చూపుతున్నారని చెప్పుకోవచ్చు. బెడ్డు వేసి విత్తనాలు జల్లి మొక్క మొలసినప్పుడు నుండి వాటిని ప్రత్యేక శ్రద్ధతో రైతన్నలు చూసుకోవడం జరుగుతుంది. ఆ తరువాత నాణ్యమైన చిని కొమ్మలు తీసుకొచ్చి ఆ జంబురు మొక్కలకు చీని కొమ్మలను అంటూ కట్టి అప్పటినుండి చూసుకుంటారు ప్రత్యేక శ్రద్ధతో చూసుకుంటారు. పని ఎక్కువైనా కూడా దాని తగ్గ ఆదాయం వస్తుందని రైతన్నలు అంటున్నారు. ఇక్కడ మొక్కలు సరసమైన రేట్లకే రైతులు అమ్ముతూ ఉంటారు.

# విజయోత్సవ సంబరాలలో టిడిపి, జనసేన ఎన్ఆర్ఐలు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: కోడూరు నియోజకవర్గం లో 20 సంవత్సరాలు పట్టిపీటిస్తున్న మహిషాసుర పాలనను అంతమందించి రామ పాలనకు నాంది పలికి జనసేన పార్టీ విజయానికి కారకులైన రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు, ఇరు పార్టీల అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలుపుటకై కువైట్ దేశంలోని పర్వానియా ద్వైహీ ప్యాలస్ లో రైల్వే కోడూరు నియోజకవర్గ ఎన్నారై జనసేన పార్టీ నాయకులు, గల్ఫ్ కువైట్ జనసేన కన్వీనర్ పగడాల అంజన్ కుమార్ మరియు చిరంజీవి గార్ల ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా గల్ఫ్ జనసేన జాతీయ కన్వీనర్లు బాణావతి రామచంద్ర నాయక్, కంచన శ్రీకాంత్, టిడిపి ఎన్నారై ఫోరం సభ్యులు కుదరవల్లి సుధాకర్ రావు మరియు గల్ఫ్ కువైట్ జనసేన కన్వీనర్లు ఆకుల రాజేష్ ,రామదాస్, గల్ఫ్ జనసేన కువైట్ మీడియా కన్వీనర్ మర్రి రెడ్డి రాయల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి చింతల వెంకటేష్ అధ్యక్షత వహించడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ కూటమి విజయం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ విజయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపించాలంటే దమ్మున్న నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని తెలియజేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గ గెలుపుకు అన్ని తానై ముందుండి నడిపించి, 20 సంవత్సరాల కలను సాకారం చేసిన టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ఈ విజయోత్సవ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధి గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 20 సంవత్సరాలు పాటు అభివృద్ధిని తుంగలో తొక్కిన వైసిపి, కాంగ్రెస్ పాలన ను తలదన్నేలా ఉండాలన్నారు. పౌర విమానాయనశాఖ మంత్రి రామ్మూర్తి నాయుడు రేణిగుంట విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానా శ్రయంగా ఏర్పాటు చేసి రాయలసీమ వాసుల కలను నెరవేర్చేలా చర్యలు చేప ట్టాలని ఈ సందర్భంగావారికి విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎన్ఆర్ఐ నాయకులు గుంటూరు శంకర్, చైతన్య, కొట్టే శ్రీహరి,దుర్గం మోహన్, హుస్సేన్ షేక్, వత్తలూరు వెంకట సుబ్బారెడ్డి మరియు టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి తిరుణాల

సుండుపల్లె మేజర్‌న్యూస్: సుండుపల్లి మండలం తిమ్మసముద్రం గ్రామపంచాయతీ బహుద నది ఒడ్డున వెలసిన ఏరువాక పౌర్ణమి రోజు శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం వైభవంగా ముగిసింది. ఎన్నడు లేని విధంగా భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామిని దర్శించుకోవడమే కాకుండా భక్తులు ఆయన స్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా విద్యుత్ దీపాలంకరణలో 35 నుంచి 40 చాందిని బండ్లను కట్టి మొక్కు తీర్చుకోవడం జరిగింది. రోజురోజుకు దైవభక్తి పెరగడమే నిదర్శనమని మండలవ్యాప్తంగా భక్తులు పేర్కొన్నారు.

**భక్తిని చాటుకున్న రెడ్డి చర్ల నాగేశ్వర, గొడ్డిండ్ల మహేష్**

సుండుపల్లి మండలం పెద్దపల్లికి చెందిన రెడ్డి చర్ల నాగేశ్వర శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామిపై భక్తిని చాటుకున్నాడు. 13 చాందినీబండ్లను, రెండు పూల బండ్లను, గొడ్డిం డ్ల మహేష్ 12 చాందిని బండ్లను కట్టి ఆంజనేయ స్వామి పైన ఉన్న భక్తిని భక్తాదులకు తెలియజేశారు.




# సర్కిల్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ డిఎస్పి ప్రసాద్ రెడ్డి



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు సర్కిల్ కార్యాలయంను మదనపల్లి డిఎస్పి ప్రసాద్ రెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ గ్రామలలో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే వారిపై ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. అనంతరం స్టేషన్ రికార్డులను, కేసుల పరిష్కార విధానంపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈమధ్య ఎన్నికలు ముగిసిన వేళ గ్రామాలలో అల్లర్లకు పాల్పడే వారిపై తీసుకోవాలని అన్నారు. పోలీసులు చేపట్టిన నాటు సారా, జూద గృహాలపై దాడులు, కేసుల పరిష్కారం పై చూపిన చొరవ పై సీఐ మధు తో పాటు సిబ్బందిని ప్రశంసించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో కోడి పందాలు, జూదాల నిర్వహణ, నాటు సారా తయారీ, కర్ణాటక అక్రమ మద్యం అమ్మకాలపై నిషేధం ఉందన్నారు. ఎక్కడైనా ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో పాత నేరస్తులు, పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారిని బైండోవర్ చేసి వారిపై నిఘా ఉంచామన్నారు. సమస్యాత్మక గ్రామాలలో ప్రజల్లో చైతన్యం తెచ్చి అసాంఘిక కార్యక్రమాల కు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టి ప్రశాంత వాతావరణం ఉండేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట సీఐ తమ్మిశెట్టి మధు, ఎస్సైలు తిప్పే స్వామి,డేవిడ్ రాజ్, ఏఎస్ఐ నజీర్ భాష , హెడ్ కానిస్టేబుళు శంకర్ నాయక్, రమణ, సిబ్బంది నరసింహులు, నాగిన్, మహేష్, సిరాజ్ పాల్గొన్నారు.

# బీమా సొమ్ము కోసం సొంత బావమరిదిని హతమార్చిన బావ

మొదటిపేజీ తరువాయి

రోడ్డు ప్రమాదం కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.అంత్యక్రియలు చేసే సమయంలో మృతుడి బావ బాలగురుప్రసాద్ రెడ్డి ప్రవర్తనలో తేడా గమనించిన బంధువులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అతని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారణ చేపట్టగా తానే హత్య చేసినట్లుగా అంగీకరించాడు. బాల గురు ప్రసాద్ రెడ్డిపై హత్య కేసు నమోదు చేసి కోర్టు హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

సూర్య www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, ప్రొద్దుటూరు క్రైం, మైలవరం, పెద్దముడియం,

అన్నమయ్య జిల్లా - తంబళ్ళపల్లి - పిటిఎం, మదనపల్లె క్రైం, పెనగలూరు. గాలివీడు

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468
8897594213

# దోమల నియంత్రణకు నీటిలో గంబూసియా చేప పిల్లలు విడుదల

### సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల అర్బన్ పరిధిలోని విజయ హెూమ్స్ దగ్గర నీటి కుంటలో చిన్నకూడాల దగ్గరలోని నీటి కుంటలో, బలవ నూరు గ్రామములోని శివాలయం దగ్గర చెరువులో మరియు అంకాలమ్మ గూడూరు చెరువు లో దోమల నియంత్రణ కొరకు దోమ లార్వాను ఆహారంగా తీసుకొనే గంబూసియా చేప పిల్లలను విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమ ములో సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నాము అని, వర్షాకాలం సీజన్ లో సహజంగానే దోమలు విజృంభిస్తుంటాయి. ఈ సీజన్‌లో దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, బోదకాలు, మెదడువాపు వంటి వ్యాధులు ప్రబలుతుంటాయి. గంబూసియా చేపలు దోమల్లాగే తక్కువ నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లోనూ పెరగగలవు. ఇవి చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే వీటిని నీటిలోకి వదులుతారు. దీంతో ఇవి దోమల లార్వాను తిని పెరుగుతాయి. ఈ చేపలకు ఆకలి ఎక్కువ. అందువల్ల కొంచెం వయస్సు వచ్చిన గంబూసియా చేపలు రోజుకు సుమారుగా 150 కి పైగా దోమల లార్వాలను తినగలవు. దీంతో దోమలు పెద్దగా అవకముందే చనిపోతాయన్నమాట. ఇలా గంబూ సియా చేపలతో దోమలకు అడ్డుకట్ట వేయవచ్చు. ఆడ చేప 7 సెం.మీ,మగ చేప 4 సెం.మీ ఉంటుంది.పిల్ల చేపలు 8 నుంచి 9 మి.మీ వరకూ ఉంటాయి. ఈ చేపలు నీటిలో వేగంగా కదులుతూ నీటిపై ఉండే జ్వరాలకు కారణమైన దోమల లార్వాలను హరించి వేస్తాయి.దీని ద్వారా దోమల నియం త్రణ జరుగుతుంది. అని సిద్దయ్య అన్నారు. కార్యక్రమములో ఆరోగ్య కార్య కర్తలు భాస్కర్, రమణయ్య,గంగా, సుచరిత యం.ఎల్.హెచ్.పి. శిరీష, ఆశా కార్యకర్తలు శివ కామేశ్వరీ, సుధేష్ణ, అశ్వత్థామ పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా సామాజిక తనిఖీ నిర్వహించాలి

### ఎంపిడిఓ భాను ప్రసాద్ ఆదేశం



మదనపల్లె,మేజర్ న్యూస్ : గ్రామస్థాయిలో సామాజిక తనిఖీని పారదర్శకంగా నిర్వ హించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.భాను ప్రసాద్ సుచించారు.శనివారం మదనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో 18వ విడత సామాజిక తనిఖీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో 2023-24 సంవత్సరంలో చేపట్టిన అన్ని రకాల పనులను తనిఖీ బృందం గ్రామాలలో పర్యటించి పరిశీలించి ఇందులో భాగస్వాములైన రైతులు, కూలీలను విచారిస్తారన్నారు. గ్రామ స్థాయిలో జరిగిన ప్రతి పనిని ఉపాధిహామీ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సామాజిక తనిఖి బృందంలకు సంబందించిన రికార్డులతో సహాచుపించాలన్నారు.2023 -24 సంవత్స రానికిగాను మొత్తం 3263 పనులకు వేతనాల రూపంలో 4,36,28,076 సామాగ్రి రూపంలో 379,18,703ను మొత్తంగా 8,15, 46,779 ఖర్చు చేశామని గుర్తుచేశారు. ఇందులో అత్యవసరంగా హౌసింగ్ లబ్ధిదారులకు ఎక్కువ మొత్తం ఖర్చు చేశామన్నారు. పండ్ల తోటల సాగుకు, వాననీటి సంర క్షణ పనులకు గ్రామస్థాయిలో సచివాలయ భవనాల నిర్మించడం జరిగిం దన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్ పిసి ఆర్.యం.మూర్తి, పిఆర్ ఏఈ వెంకట రమణ, ఏపిఓ సుబ్రహ్మణ్యం, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సులో మందుబాబు వీరంగం పోలీసులకు అప్పగింత

కడప, క్రైం, మేజర్‌న్యూస్ : కడప నుంచి రాజంపేట కు వస్తున్న పల్లె వెలుగు ఆర్టీసీ బస్సులో మద్యం మత్తులో ప్రయాణికుని వీరంగం సృష్టించిన ఘటన అన్నమయ్య జిల్లా నందలూరులో శనివారం చోటు చేసుకుంది. కడపలో బస్సు ఎక్కి టిక్కెట్ తీసుకోకుండా కండెక్టర్, డ్రైవర్, తోటి ప్రయాణికులతో ఘర్షణకు దిగారు. ప్రశ్నించిన మహిళా ప్రయాణికురాలి పై పాదరక్షతో దాడి చేశారు. బలవంతంగా నందలూరు పోలీస్ స్టేషన్‌లో మందు బాబును అప్పగించారు.

# పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు చెల్లించాలని వినతి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: ప్రభుత్వ వసతి గృహాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించే దానికి ప్రభుత్వం అధికారులు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో శనివారం నాడు కడప జిల్లా కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ సరస్వతిని కలిసి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ గత తొమ్మిది నెలల నుండి పెండింగ్ లో ఉన్న కాస్మోటిక్, మెస్ చార్జీలు చెల్లించక పోవడంతో విద్యార్థులు ప్రధానంగా వసతి గృహ అధికారుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్థానికంగా వసతి గృహ అధికారులు ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని వసతి గృహ అధికారులు ఇన్చార్జి వసతి గృహ అధికారులుగా తమ సమీప వసతి గృహాలకు నియమిం చడం లేదుని ప్రధానంగా ఖాజీపేట, బద్వేల్, సిద్ధవటం, బ్రహ్మంగారిమఠం, ఒంటిమిట్ట ఇష్టానుసారంగా వసతి గృహాల అధికారులుగా నియమిం చారన్నారు. ఇలా చేయడం వల్ల విద్యార్థుల పర్యవేక్షణ కొరవైందన్నారు. అద్దె భవనాలల్లో కొనసాగుతున్న వసతి గృహలు నూతన భవనాలు ఏర్పాటు చేసే దానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో పిడియస్‌యు నాయకులు స్వరూప్ తేజ,పిడియస్ యు నగర కార్యదర్శి గణేష్ పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిర్వహించిన వీఆర్ఏల రెమ్యూనరేషన్ పంపిణీలో భారీ కోత



కమలాపురం మేజర్ న్యూస్ 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కమలాపురం నియోజకవర్గంలో వీ.ఆర్.ఏలకు వివిధ రకాల విధులను నివర్తించడం జరిగిందని వీరికి రెమ్యూనరేషన్ ఇవ్వడంలో అధికారులు అలస త్వం ప్రదర్శించి డబ్బులను భారీగా తగ్గించి ఇస్తున్నారని ఏపీ వీ.ఆర్.ఏ ల సంక్షేమ-సేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య అన్నారు, కమలాపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు రెండు నెలల పాటు తనతో పాటు కొంతమంది వీఆర్ఏలు వెల్ఫేర్ అసిస్టెంట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ వీడియో గ్రాఫర్లుగా విధులు నిర్వహించామని తమకు కేవలం 5000 రూపాయలు మాత్రమే రెమ్యూనరేషన్ ఇచ్చారని బడ్జెట్ వచ్చిన తర్వాత మిగతా అమౌంట్ ఇస్తామని అధికారులు చెప్పడం బాధాకరం అన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు కోడూరు పుల్లయ్య మాట్లాడుతూ ఎన్నికల కు ఆరు నెలలు ముందు నుంచే బి ఎల్ ఓ విధులకు తాము హాజర య్యామని ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశము బిఎల్వోలు నిర్వర్తించారని వీరికి కూడా కేవలం 1000 రూపాయలు మాత్రమే ఇవ్వడం అన్యాయం అన్నారు. వీఆర్ఏలకు ఇంకా కొంత మందికి డబ్బులు ఇవ్వలేదని తెలిపారు, జిల్లా అధికారులు స్పందించి చిరు ఉద్యోగులైన తమకు న్యాయబద్ధంగా ఇవ్వా ల్సిన రెమ్యూనరేషన్ ఇచ్చి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం నేతలు మణికుమార్, గోవింద్ పాల్గొన్నారు..

# నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి

### ఎస్ఎఫ్ఐ డిమాండ్

కమలాపురం మేజర్ న్యూస్ : నీ పరీక్ష ఫలితాలను రద్దుచేసి మళ్లీ పరీక్షలు నిర్వహించి విద్యార్థులను నమ్మకం కలిగించాలని ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు సిద్ధార్థ తెలిపారు శనివారం కమలాపురం లో విలేకరుల సమావేశం. నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) ని వెంటనే రద్దు చేసి, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం వైద్య విద్య ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఇటీవల నీట్ ఫలితాలు భారతదేశంలోని విద్యార్థులందరిని ఆశ్చర్యానికి గుర్తు చేశాయని, 68 మంది విద్యార్థులు మొదటి ర్యాంకు పొందటం, గ్రేస్ మార్కులు ఇంప్లిమెంటేషన్ చేయటం, జూన్ 14న విడుదల చేయాల్సిన నీట్ ఫలితాలను జూన్ 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ రోజున రిజల్ట్ ఇవ్వడం చూస్తుంటే ఇవన్నీ నీట్ పరీక్ష సరిగ్గా నిర్వహించలేదనే సందేహాలకు అద్దం పడుతున్నాయని ఆయన అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలో వైద్య విద్య ప్రవేశాల కోసం జరుగుతున్న ఇటువంటి పరీక్షలలో పేపర్ లీకేజ్ అయిందని ఆరోపణలు, దానికి అనుగుణంగా ఇటువంటి పరిణామాలు ఎంబిబిఎస్ చదవాలనే విద్యార్థులను వారి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, నేడు నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని విమర్శించారు. నీట్ పరీక్షను వెంటనే రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుండి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే వైద్య విద్య ప్రవేశ పరీక్ష నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్బు, హరి, శివ తదితరులు పాల్గొన్నారు..

# పులివెందులకు చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శనివారం పులివెందుల కు చేరుకోనున్నారు. ఎన్నికల అనంతరం మొట్టమొదటిసారిగా పులివెందులకు విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో కడపకు చేరుకోగా పెద్ద ఎత్తున వైసిపి నాయకులు అభిమానులు స్వాగతం పలికారు. అనంతరం కడప ఎయిర్పోర్ట్ నుంచి రోడ్డు మార్గాన పులివెందులకు వస్తున్న జగన్మోహన్ రెడ్డిని వేంపల్లి వేముల తదితర ప్రాంతాల్లో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అడుగడుగునా నీరాజనం పలికారు సాయంకాలం ఐదు గంటలకు పులివెందులలోని బాక్రాపురంలో ఉన్న తన నివాసం చేరుకోగా ప్రజలు ఘనస్వాగతాన్ని పలుకుతూ జై జగన్ జగన్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో స్వాగతాన్ని పలికారు. అనంతరం పలువురు వైసిపి నాయకులతో భవిష్యత్ కార్యాచరణ పైన పులివెందులలో మూడు రోజులపాటు ఉండి వైసిపి కార్యకర్తలకు అండగా నిలిచి పులివెందుల నియోజకవర్గ నాయకులతో భేటీ నిర్వహించే కార్యక్రమాలు చేపడతారని విస్తృత సమాచారం. కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# భూసారా పరీక్షలతో అధిక లాభాలు

### ఏడిఏ నరసింహారెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ : ప్రతి రైతు తన పొలంలో భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల అధిక లాభాలు పొందవచ్చునని ఎడిఏ నరసింహారెడ్డి తెలిపారు శనివారం మండల పరిధిలోని విభరాపురం గ్రామంలో పర్యటించి భూసార పరీక్ష కు మట్టి నమూనా తీయు విధానాన్ని పరిశీలించారు.క్షేత్ర సాయి సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు అనంతరం ఆయన మాట్లాడుతూ.కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని కమలాపురం మండలం కు 520 నమూనాలు,వల్లూరు మండలం కు 460 నమూనాలు,వీరాపునాయని పల్లె మండలంకు 670 నమూనాలు, ఎర్రగుంట్ల మండలంకు 530 నమూనాలు లక్ష్యం గా నిర్ణయించి నారు.నిర్ణయించిన లక్ష్యాల ప్రకారం ఆర్ బి కే సిబ్బంది మట్టి నమూనాలు రైతుల నుంచి సేకరించి భూసార పరీక్ష కేంద్రం కు పంపవలెనని తెలిపారు. అలాగే ఆర్.బి.కె సిబ్బంది సమస్యాత్మక నెలలను గుర్తించి వాటిపైన ప్రత్యేక శ్రద్ధ వహించి మట్టి నమూనాలను సేకరించవలసిందిగా తెలిపారు. రైతులు ఈ భూసారా పరీక్షలు చేసుకోవడం వలన భూమిలో ఉన్నటువంటి ఎరువుల లభ్యత గురించి తెలుసుకోవచ్చు మరియు భూమి కి మట్టి పరీక్ష ద్వారా ఎంత మోతాదు లొ వేసుకోవాలి అని తెలుసుకోవచ్చు. మట్టి పరీక్ష ద్వారా భూమికి అనువైన పంటలను తెలుయనుకోవచ్చు. మట్టి పరీక్ష ద్వారా ఆమ్ల నేలలు మరియు క్షార నేలలను గుర్తించి వాటి పరిష్కారం చేయవచ్చునారు.కావున రైతులు ఆర్.బి.కె సిబ్బందిని సంప్రదించి మట్టి నమూనాలు తించుకోవలసినదిగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలొ వ్యవసాయ విస్తరణ అధికారి పి. దస్తగిరి,గ్రామ వ్యవసాయ సహాయకుడు వెంకటకృష్ణ, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది..